# ఫిలోమినా

## కె. వివేకానంద మూర్తి

అద్దంలో మొహం చూసుకుని, ఆకాశం కేసి చూశాను. నా కళ్ళలాగే బాగా ఎరుపెక్కి వుంది. లేమిలో నిద్రలేమి ఆల్‌జీబ్రాలా అనిపిస్తోంది. ఎవరేనా అడిగితే చెబుదామనిపిస్తోంది, నా పేరు కృష్ణ మోహనరావుకాదు - కష్టమోహనరావని.

స్నానం చేశాక కాస్త కంటి మంట తగ్గింది. ఉదయాకాశంలో ఎర్రగా పుట్టిన సూర్యుడు తెల్ల బడుతున్నాడు. ఉయ్యాల్లో ఊగకుండా ఉన్న నాకున్న ఒక్క కొడుకూ కూడా తెల్ల బడిపోతున్నట్టుగా అనిపిస్తున్నాడు.

బట్టలు వేసుకుంటూ నా భార్యతో అన్నాను "బాబు ఏడవటం లేదిప్పుడు."

"రాత్రంతా ఏడిచి ఏడిచి అలిసిపోయాడు." జానకి దీననేత్రాలు చూడ్డం కష్టంగానే వుంది నాకు. వీధిలోకి బయల్దేర బోతుంటే వెనుకనుంచి అంది,-"యివాళ ఎలాగైనా సరే పట్టుకురండి."

వెనక్కి తిరిగి చూశాను.

"ఈ రకం బాధ నాకెప్పుడూ తెలియదు, భరించలేను. తెస్తావు కదూ!" ఆమె స్వరంలో బాధ నా నరంలోకి పాకింది.

ఏమీ మాట్లాడకుండా నడిచి, రోడ్డెక్కి నడక సాగించాను.

జీవితంలో తొందరపడ్డాననిపిస్తోంది. నాకు నేనుగా నిలబడలేనప్పుడు పెళ్ళెందుకు చేసుకున్నాననిపిస్తోంది. భార్యకి సుఖాన్నీయలేకపోతున్నాను. బాధల్ని మాత్రం రుద్దుతున్నాను. మాకు పాపాయి పుట్టాడు. నా చిన్న కుటుంబాన్ని నేను పోషించుకోలేకపోవడం నాకెంతో చిన్నతనంగా వుంది. నిన్నటి నుంచీ ఇంట్లో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. నా బాబుది అన్నం తినే వయసుకాదు. నిన్నటినుంచీ నా కొడుక్కి పాలులేవని జానకి చెప్పింది. ఇంట్లో పాలడబ్బా అయిపోయింది. రిక్షా లాగో, ప్లేట్లు తుడిచో కష్టించేందుకుగానీ, ముష్టెత్తేందుకు గాని పనికిరాని ఇస్త్రీబట్టల దరిద్రజీవితం నాది.

నా పక్కనుంచి రకరకాల మనుషులు కదులుతుంటే నాకు కార్లూ, కరెన్సీనోట్లూ కదలడం మాత్రమే కనబడుతోంది. నా అశక్తత నాకు ఆర్జన యివ్వ లేని ప్రపంచం మీద యీసడింపు కలిగిస్తోంది.

ఉదయం తొమ్మిది దాటింది.

డబ్బాకోసం కావల్సిన డబ్బుకోసం బైల్దేరాను. డబ్బు దొరికితేగానీ డబ్బా దొరకదు. ఏ సుబ్బారావుని అడగాలా అప్పు అని ఆలోచిస్తూ నడుస్తున్నాను.

స్టూడెంట్ డేస్‌లో నాకు చాలా మంది 'రిచ్ ఫ్రెండ్స్' వుండేవారు. అందులో ప్రాణమిత్రులుగా మెలిగిన వాళ్ళు అప్పుడప్పుడు షాళ్ళో కనబడి యోగక్షేమాలు అడుగుతూనే వున్నారు. ఎవర్నడగాలా అని ఆలోచిస్తూంటే ఆలోచనల్లో సుబ్బారావు అసలు సుబ్బారావై స్ఫురించి అదుకుంటూ దవిపించాడు.

ఇంతవరకూ నా ఆప్త మిత్రుడూ, అతి సంపన్నుడూ అయిన సుబ్బారావు మీదికి నా ఆలోచన పోకపోడం నా మందమరుపే. సుబ్బారావుకి బాగా డబ్బుంది. డబ్బు చాలా పెట్టి కొన్న కారుంది, డబ్బు సంపాదించి పెట్టే బిజినెస్ ఫర్మ్ వుంది. డబ్బున్న పెళ్ళాం వుంది డబ్బున్న తండ్రి వున్నాడు.

సుబ్బారావు పద్మారావు నగర్‌లో వుంటాడు. అతని ఆఫీసు ఆబిడ్స్‌లోవుంది. ఈపాటికి ఆఫీసు కొచ్చేసి వుంటాడు. తిన్నగా నడిచి సుబ్బారావుకోసం వాడి ఆఫీసుకే నేరుగా వెళ్ళాను.

ఆఫీసులో అడుగెట్టాను.

తలుపు తోశాను. ఆయిల్ లేని స్ప్రింగ్ డోరు, తెరుచుకుంటూ నా కొడుకులా ఏడిచింది.

నా అదృష్టం ఫలించింది. సుబ్బారావు వున్నాడు. నన్ను చూడగానే 'అరే!' అంటూ సీట్లోంచి లేచివచ్చి ఆప్యాయంగా కౌగిలించుకుని, తీసుకువెళ్ళి ఎదురుగా కూర్చోబెట్టుకున్నాడు. నా మనస్సు తేలికపడింది. ఆ క్షణం నాకు వాడు సుబ్బారావులాకాకుండా, పాలడబ్బారావులా కనిపించాడు.

"ఏరా ఎలా వున్నావ్? ఏవిటి కథ?" అని నవ్వుతూ అడిగాడు.

నా కథ మీకు చెప్పుకోవడమే కష్టంగా వుంది. మావాడికెలా చెప్పేది. నా దీనాతిదీన పరిస్థితి చెప్పుకోడానికి న్యూనత ఫీలయ్యాను. అంచేత అడిగిన ప్రశ్నకి ఆన్సరు కప్పేసి దాచేసుకున్నాను.

వెర్రినవ్వు నవ్వి - "ఏముంది!" అన్నాను.

"ఆఁ ఏం తీసుకుంటావ్? కాఫీ, టీ, కూల్ డ్రింక్?"

"ఏఁవొద్దు".

"ఏడిశావులే!" బైట బోయ్‌ని పిలిచి "కాఫీ పట్రా!" అన్నాడు. తర్వాత నా కేసి తిరిగి. "ఊఁ! చెప్పరా! ఏవిటీ అలా వున్నావ్?"

"ఎలా వున్నాను?"

"ఏడిసినట్టే వుంది. నేనడిగితే నన్నే అడుగుతున్నావ్!"

మధ్యలో టైపిస్టు వచ్చి, ఏవో కాగితాలు సంతకాలు పెట్టించుకు వెళ్ళింది.

కాఫీ వొచ్చింది. తాగబుద్ధేయలేదు. ప్రయత్నించి, సగం తాగాను.

సుబ్బారావు నాకేసిచూస్తూ నవ్వుని ప్రశ్నగా చేసి విసురుతున్నాడు. యిక జాప్యం ఎందుకు? నా ప్రాణమిత్రుడి దగ్గిర మొహమాటమెందుకు?

కప్పు కింద పెడుతూ, 'అప్పు కావాలి' అన్నాను.

వాడు ఫకాలుమని నవ్వాడు.

"ఏరా. ఈ మాత్రందానికి యింత సేపా? నా దగ్గరకూడా నీకు డెలికసినేకదూ వెధవా!" అన్నాడు ఆప్యాయంగా.

నాకెంతో సంతోషమేసింది.

'ఎంత?' అన్నాడు సొరుగు లాగి, చెక్కుబుక్కు తీస్తూ.

'పదిహేను రూపాయలు చాలు.'

సుబ్బారావు చటుక్కున ఆగి యింకా పగలబడి నవ్వాడు. మళ్ళీ అంతలోనే — నేను హర్టవుతాననుకున్నాడో లేక అడిగిన మొత్తాన్ని బట్టి నా కష్టాన్ని వూహించుకున్నాడో తెలియదు. నవ్వు మానేసి, చెక్కు బుక్కు జేబులో పెట్టుకుని.

'సరే! అలా బైటికి వెళ్ళొదాం నీ మనసేం బాగున్నట్టులేదు. వెధవది పది హేనురూపాయలేవిటి? నీకోసం ఎంతైనా యిస్తాను' అని నన్ను లేవదీసి భుజమ్మీద చెయ్యేసి బైటికి నడిపించాడు.

ఇద్దరం ఆఫీసు బైటి కొచ్చాం.

కారులో కూర్చుని స్టార్ట్ చేసి, "ఏవిట్రా ఆలోచిస్తావ్? ఎక్కు!" అని ఫ్రంట్ డోర్ తెరిచాడు. నేను ఎక్కి కూర్చున్నా.

కారు కదిలింది.

కాస్సేపటికే ఓ బ్యాంకు దగ్గర ఆగింది. యిద్దరం దిగాం. బ్యాంకులోకి వెళ్ళాం.

మరి కాసేపట్లో కాష్ కౌంటర్లోంచి సుబ్బారావు అయిదువేల రూపాయల నోట్ల కట్టలు డ్రాచేశాడు. ఆకలేసిన కుక్కలా నేను ఆ డబ్బుకేసి ఆశగా చూశాను. డబ్బు లెక్క చూసుకుని, 'రా!' అన్నాడు సుబ్బారావు. ఏనుకీస్తు వెనుక గొర్రెపిల్లలా నేను సుబ్బారావు వెనకే కదిలాను.

మళ్ళా కారెక్కాం. కారు కదిలింది.

"నేను దారిలో దిగిపోతా" అన్నా— నాకు పదిహేను రూపాయలూ యిచ్చెయ్యి. నేను దిగిపోతా— అనే భావాన్ని స్ఫురింప చేస్తూ.

"ఎక్కడికి పోతావురా ఫూల్! కలవక కలవక కలిశాం. కాస్సేపు నాతో వుండు. నేనే నిన్ను యింటి దగర డ్రాప్ చేస్తా, దగ్గర అయిదు వేలున్నాయి. యిక డబ్బు గురించి ఆలోచించి మనసు పాడుచేసు కోకు" అన్నాడు.

ఏమీ చేయలేక, ప్రాణ మిత్రుడితో, పుత్రుడి ప్రాణావసరాన్ని వివరించలేక వివశుడినై అలాగే మౌనంగా వుండి పోయాను.

దారిలో మరో ముగుర్ని కలెక్టుచేసి, 'కాస్త రిలాక్స్ అయిపోదాం అన్నాడు.' సుబ్బారావు. ఆ ముగ్గురూ కూడా డబ్బుని ఉత్పత్తిచేసే ఫాక్టరీల్లా వున్నారు.

అలాగే కూచున్నా. కారు హారన్ "పోఁయ్, పోఁయ్" అనకుండా, నా చెవులకి "క్యార్, క్యార్"మనే వినిపిస్తోంది.

కారు "క్వాలిటీ" ముందాగింది.

వాళ్ళతో నేనూ దిగాను, అందరం లోపలికి నడిచాం-కూర్చున్నాం.

వాళ్ళు 'విస్కీ' తెప్పించుకున్నారు.

నాకు తాగే అలవాటు లేదు. బలవంతం చేసినా తప్పించుకోగలిగాను.

వాళ్ళు తాగుతున్నారు. వాగుతున్నారు. రింటున్నారు. నా ధ్యాసంతా నా కొడుకు ఆకలిమీదే వుంది. నన్ను వాళ్ళు బలవంత పెట్టినా, నాకు ఆకలేసినా నేనేమీ తినలేదు. ఆ సమయంలో తినడం కూడా నాకు అవినీతిలా అనిపించింది. "నన్ను పాలించే దేవుడా! నా కొడుక్కి పాలివ్వు" అని దైవాన్ని ప్రార్థించసాగాను.

నాకు కోల్డు కాఫీ ఆర్డరిచ్చారు,

మధ్యాహ్నమవుతోంది.

నా కడుపులో పేగులు ఆవురావురు మంటున్నాయి. నా కడుపున పుట్టిన పేగు మరేమంటున్నాడో యింటి దగ్గర.

---

మద్రాసులో ప్రకాశం మంత్రివర్గం పతనమైంది. డాక్టరు పట్టాభి కాంగ్రెసు అధ్యక్షుడయ్యాడు. కళా వెంకటరావు కాంగ్రెసు జనరల్ సెక్రటరీగా నియమించబడ్డాడు. ప్రకాశం కాంగ్రెసు వర్కింగ్ కమిటీముందు కళా వెంకటరావు కుట్రలను గురించి, మహోద్రేకంతో మాట్లాడుతూ ఉంటే, పటేలు "ఆతడు మీ శిష్యుడేగదా!" అని పరిహసించాడు. అప్పుడు ప్రకాశం "ఔను నా శిష్యుడే, అందుకే నన్ను బ్రతికుండగానే పాతిపెట్టాడు. ఇప్పుడు మీ శిష్యరికం చేస్తున్నాడు. భగవంతుడు మిమ్ము కాపాడుగాక" అని కూర్చున్నాడు.

---

కోల్డుకాఫీ వచ్చింది. కప్పు పట్టుకున్నాను.

వాళ్ళు లేచారు. నేనూ లేచాను.

సుబ్బారావుతో అన్నాను—"మధ్యాహ్నం అయిపోయింది."

సుబ్బారావు అన్నాడు - "గుర్రూ, ఏమనుకోకు గుర్రూ! మనం యిప్పుడు మలక్‌పేట పోతున్నాం. రేసుకి పోయే ముందు అప్పిస్తే అచ్చిరాదు. నీక్కావల్సింది పదే రూపాయలేగా. ఓ. కే. యిచ్చేస్తా! టికట్స్ తీసుకోగానే యిచేస్తా రేస్ కోర్సులో, ఏమనుకోగ్గుర్రూ! సెంటిమెంటు, సెంటిమెంటు!"

ఏంపైనా? చేతిలో కప్పు చేతిలోనే అతుక్కుపోయింది. నోటిదాకా రానంటోంది. మరో మార్గం లేదు నాకు. వాళ్ళ మార్గంలోనే ప్రయాణం చేశా— కారులో. రేసుకోర్సుకి చేరాం.

కిటకిట లాడుతోంది. సుబ్బారావు కారు పార్కుచేసి "మెంబర్సు గేట్" అంటూ ఓ గేట్‌లోకి నడిపించాడు.

నాకు గుర్రాల వాతావరణం కొత్త. పెంకి గుర్రంమీద స్వారీ చేస్తున్నట్టుగా ఊహించుకు ఫీలవుతూ వాళ్ళని అనుసరించాను.

మెంబర్సు ఎన్‌క్లోజర్‌లో వాళ్ళతో పాటు నేనూ కూచున్నా. అంతా ఒకరకాలుగా మాట్లాడుకుంటున్నారు.

'ఫస్ట్ లెగ్‌లో ఏం పెట్టావ్?'

'ఉండవయ్యా: బుర్ర ఖాళీయిపోతోంది.'

'ట్రెబుల్ సంగతేవిటి?'

'84316 జాక్‌పాట్ షూర్‌రా,

'సెకండ్ లెగ్‌లో పెట్టు!'

'యస్సీ రంగారావుగారి గుర్రంకదూ! ఆయన యాక్షన్‌లాగే దీని పరుగూనూ, యింతకీ దాని పేరేమిటన్నావ్?'

'అస్లేదు. అంటున్నా పమ్మేక్కీన్?'

'మరి ఫస్ట్ లెగ్?'

"వాణిశ్రీ"

'చెమెపోతోంది. ఫోర్ కాస్ట్ తెసాను'

"నాకో క్వీనెల్లా తే గురూ"

రేస్ స్టార్టయింది. పరుగులు. కేకలు. నాకంతా పిచ్చాసుపత్రిలా వుంది.

"వాణిశ్రీ"

"డ్రీమ్ మర్చెంట్"


"సుప్రీమ్ పవర్"

"ఫ్రేగ్రెంట్ మెమొరీస్"

"ధనుష్కోటి'— సాయంత్రం దాకా నేను గుర్రం అయిపోయినట్టూ నా మీద నాకు తిండి పెట్టకుండా ఎవరో స్వారీ చేస్తున్నట్టూ ఫీలయ్యా. నాకు తెలీదు గానీ సుబ్బారావు చాలా తగలేశాడు. ఏవీ వచ్చినట్టు లేదు. తిరుగు ముఖంలో "తిరుగ ముగం" అనే బ్రోకరు, ఓ అమ్మాయితో సహా రెడీగా తగిలేడు వాళ్ళకి. సుబ్బారావు వాడితో ఏదో మాట్లాడి వాడికి కొంత డబ్బిచ్చి ఆమెతో సహా అందర్నీ కారెక్కించాడు.

కారిప్పుడు జోరుగా పోతోంది,

సుబ్బారావు అన్నాడు "ఏమనుకోక



గురూ. గండిపేట గెస్ట్‌హౌస్‌లో మేం దిగిపోతాం. నిన్ను ఇదే కారులో వెనక్కి పంపించేస్తాను. ఏంటనుకుంటున్నావ్ గురూ? ఫ్రెండంటే ప్రాణం, ప్రాణం ఇచ్చేస్తా నేను"

"అలాగే" అన్నా పొడి పెదవుల్తో.

కాస్సేపు కారు శబ్దం.

కాస్సేపు కారు నిశ్శబ్దం.

"ఇద్దరికే చెప్పాన్లే రెండు సార్లకే డబ్బిచ్చార్లే. నైటంతా కష్టం. పనయిపోగానే నేనూ రిటర్నయిపోతా!" ఇబ్బిత్తంగా, గ్రామ్యంగా చెప్పిందామె. మిర్రర్లో అల్లావుద్దీన్‌లా ఆమెని చూశాను. అపరంజిలా మిసమిసలాడిందామె.

నన్ను సుఖశలిరం సూదిలా గుచ్చుకుంటోంది. భార్యని భరించలేక, భరించి చేసిన ఉత్పత్తికి సంజాయిషీ చెప్పుకోలేక బాధపడిపోతున్నాను. వాడి పాలకోసం వేడి పాలలో పడి మరిగిపోతున్నానా అనిపిస్తోంది.

గండిపేట గెస్టుహౌస్‌కి చేరాం.

అంతా ఓ గదిలోకి నడిచారు.

అక్కడా సీసాలు విప్పారు.

"నేను కాస్త గాలి పీల్చుకుంటాన్రా! నీకు తెల్సుగా – నాకిలాంటివేం అలవాటు లేదు" అని వరండాలో కొచ్చి, వాలు కుర్చీలో వాలిపోయాను.

దూరంలోకి, రాత్రిలోకి అలాగే చూస్తూ వున్నా.

చంద్రుడు పాల వెన్నెల కురిపిస్తున్నాడు. ఆ వెన్నెల పిండుకుని ఆ పాలు నా కొడుక్కి తీసికెళ్ళి పట్టాలని పిస్తోంది.

లోపల రొద మొదలయింది.

పక పకలు, కిల కిలలు, యింకా ఏవో నిశ్శబ్ద సన్నాయి శబ్దాలు. నా పాప పాల డబ్బాకోసం పయనించిన నాకు, ప్రపంచం అంతా పాపాల డబ్బాలా అనిపించసాగింది.

నా బాబువి పెద్ద కళ్ళు. పెద్ద బుగ్గలు. పెద్ద నవ్వు – వాడికి నాల్రోజులుగా పాలే లేవని నాకివాళే చెప్పింది జానకి. అందుకే పొద్దుటి నుంచీ రాత్రిదాకా పస్తే. ఫలహారంగా సేవిస్తూ ఆకలి తీర్చుకుని ప్రాణం నిలుపుకుంటున్నాను.

కన్ను కునుకు వేయబోయేంతలో కలవరపడింది.

హఠాత్తుగా ఆమె వరండాలోకి పరిగెత్తుకుంటూ వచ్చింది. లైటు వెలుగులో ఆమె అవతారాన్ని చూడగానే "నువ్వు న్యూడ్ పేప్ పిక్చర్‌లోగాని నటిస్తున్నావా?' అని అడగాలనిపించింది. ఆమె వస్త్ర ధారణంతా చిందరవందరై పోయింది.

అడిగాను "రేపు చేశారా."

అంది "కాదు ఇవాళే చేశారు."

'ఏం చేశారు?' అనడిగితే వున్న ఆచ్ఛాదన కూడా విప్పేసేలా వుంది. అంచేత అడగలేదు.

అలిసిపోయి, ఆయాసపడుతున్న ఆమెను నా కుర్చీలో కూర్చోబెట్టాను. ఆమె 'థ్యాంక్సు' అంది. లోపలికెళ్ళాను. సోఫాలో సుబ్బారావు అస్తవ్యస్తంగా పడుకుని, అసహ్యంగా నిద్రోతున్నాడు. మిగతా మనుషులు మగతగా వాగుతూ, అంతరిక్ష యాత్రికుల్లా గదిలో నడుస్తున్నారు.

మళ్ళీ వరండాలో కొచ్చాను.

ఆమెని చూశాను. ఆమెలో అభిరూపమైన ఆకర్షణ వుంది. అంతకు మించి చదువుకున్న సంస్కారం తొణికిసలాడుతోంది.

'క్షమించండి! వాళ్ళు మన లోకంలో లేరు. నీకేం భయంలేదు. నేనున్నాను' అన్నాను.

ఆమె కళ్ళు ఆశ్చర్యపోయి, వెన్నెల కాంతిలో అందంగా మెరిశాయి. ఎంతో అభిమానంతో నా చెయ్యి స్పృశించి, నన్ను దగ్గరకు సున్నితంగా లాగింది.

'రండి! మనం ఆ మూల చీకట్లో బల్ల మీద పడుకుందాం!' అంది. ఆమె కృతజ్ఞత మరి అదే పద్ధతిలో వుంటుందనుకుంటా. నేనన్నా – 'క్షమించండి! నాకా వుద్దేశంలేదు. మిమ్మల్ని ఆదుకుంటానన్నానుగానీ, చేరుకుంటాననలేదు.'

ఆమె మళ్ళీ ఆశ్చర్యపోయి, కుర్చీ లోంచి ముందుకి వంగింది.

"మీరంతా కలిసి వచ్చారు. కానీ మీరు మాత్రం తేడాగా వున్నారు" అంది

"మీ మనుషుల్లో మీరుమాత్రం తేడాగా మాట్లాడ్డం లేదూ!" అనడిగా.


"చదువుకున్నా" అంది.

నేనేం మాట్లాడలేదు.

ఆగి మళ్ళా అంది. "మీరు తాగలేదు. నన్ను కోరలేదు. వాళ్ళతో గడపలేదు. మరిదేం స్నేహం? ఎందుకొచ్చారు!"

"కారణాలు వేరయినా, ఇద్దరం ఒకందుకే వచ్చాం" అన్నాను.

ఆమె నా బుజంమీద చేయివేసి, నన్ను తన కుర్చీ పక్కనే మోకాలుమీద కూర్చోబెట్టేసింది. ఎంతో ఆప్యాయంగా "చెప్పండి!" అనడిగింది.



వాళ్ళని నమ్మకూడదనుకుంటూ, మళ్ళీ కుర్చీలో కూలబడిపోయాను. నిద్రలో చతికిల బడిపోయాను.

తెల్లారింది. నీరసం నిస్పృహ నన్ను నిర్జీవం చేసినా స్పృహలోకి రాగలిగేను.

తెల బడే ఆకాశంలో మేఘాలన్నీ కలికిపారేసినట్టున్నాయి.

లేచి చూశాను.

అప్పటికే అంతా రెడీ అయిపోయారు.

సుబ్బారావు 'రారా పోదాం!' అన్నాడు.

కదిలాను. కారూ కదిలింది.

మళ్ళీ మిర్రర్లోంచి చూశాను. ఆమె కళ్ళు జేవురించి వున్నాయి. ఆమె పెదాల కొసల్లోంచి రక్తం కారుతోంది.

తెల్లారిపోతోంది.

"మీ యిల్లిక్కడకి దగ్గిరే కదురా!" అంటూ నన్ను "లిబర్టీ' దగ్గర దింపేశాడు–

"సారీరా, ఐయామ్ బ్రోక్! యివాళ ఆదివారం. రేపు టెన్నోక్లాక్కి ఆఫీసుకురా! నో ప్రోబ్లమ్!' అని గుడ్‌బై చెపేసి కారులో దూసుకుపోయాడు నా ప్రాణమిత్రుల్లో ఒకడైన సుబ్బారావు.

ఒక రోజంతా నేను పడిన కష్టం నన్ను వెక్కిరించింది. నా తల దిమ్మెక్కిపోయింది. నేను వెంటనే యింటికిపోలేదు. టాంక్ బండ్ వేపు నడక సాగించాను—

నా బ్రతుకు నేను బతకగలగలేకపోవడం నా తప్పుగాని ఎవర్నంటే ఏం ప్రయోజనం?

ఇనుప సోఫాలో కూర్చుని ఎదురుగా హుసేన్ సాగర్ కేసి చూస్తూ గాలి పీల్చుకున్నాను.



జ్యోతిర్వందనం

ఫొటో : శ్రీ ఆర్. ఉదయభాస్కర్. తిరుచ్చి

నా కొడుకు పాలకోసం గోల పెడమే నాకు కనిపిస్తోంది. ఉదయంనుండి నా కష్టం తీరనేలేదు. కష్టంలో సానుభూతి కంటే ఉత్కృష్టమైన ప్రేమ లేదనుకుంటా. నా గుండె కదిలింది. నా కిప్పుడామె వారకాంతలా కన్పించడంలేదు. చేరదీసిన తల్లిలా అనిపిస్తోంది. చెప్పేశాను. నా సంగతంతా, నా సుబ్బారావుకి వచ్చిన సంగతంతాకూడా ఆమెతో నా హృదయం విప్పి చెప్పేశాను.

ఆమె పూసేసిన పువ్వులా నవ్వుతూ వింది. ఆమె కన్నుల్లో పడిన వెన్నెల ఉదారంగా వుంది.

అంతలో అలికిడయింది. సుబ్బారావు కాదు. అంతా నిద్రోగా, మిగిలిన మనిషి తూల్తూ వచ్చాడు.

"రా డార్లింగ్! ఖమాన్!" అంటూ ఆమెని చెయ్యి పట్టుకు లాగాడు. చేతిలో సీసా.


"వదలండి! నే వచ్చిన పని అయిపోయింది. నేను వెళ్ళాలి అంది.

"రమ్మన్నానా?" అన్నాడు అతను.

"వస్తే ఎక్స్ట్రా అవుతుంది."

"ఏటి? నాదగ్గిరడబ్బు లేదనుకున్నావా? ఖమ్మాన్! నేనిస్తాను. నేనిస్తాన్ డార్లింగ్ ఖమ్మాన్" అంటూ ఆమెను చెయ్యి పట్టుకుని గదిలోకి లాక్కుపోయాడు. ఆమె చిరునవ్వుతో నన్ను చూస్తూ లోపలికి వెళ్ళింది

నా కసహ్యం వేసింది. నాతో అంతా నాటకం ఆడింది. అమ్ముడుపోయే ఆడ



ముఖం జిడ్డుగా వుంది. తుడుచుకుందా మని జేబులోంచి కర్చీఫ్ తీశాను. ఏదో కిందపడింది. వంగి చేతి కందుకున్నాను. ఏదో చిన్న పొట్లం. విప్పి చూశాను.

ఓ వందరూపాయల నోటు, ఆ కాగితం కన్నట్టు పుటింది. అవసరం నన్ను దాన్ని మడిచి అర్జంటుగా జేబులో దాచుకునేలా చేసింది. పొట్లంగా చుట్టిన కాగితాన్ని పారేయబోయాను. కానీ ఆ కాగితంలో ఏదో రాసిన అక్షరాలు అగుపించాయి.

చూశాను,

'ఐబ్రో' పెన్సిల్తో రాసుంది. కాగితం మడతల్లో అక్షరాలు కూడా, నిన్న రాత్రి ఆమెలా నలిగి మ డ త బ డి క ని పి స్తు న్నాయి.

చదివాను.

– మీ ఆత్మాభిమానాన్నీ, అవసరాన్నీ అర్థం చేసుకున్నాను. నాకీ డబ్బు తిరిగివ్వడానికి ప్రయత్నించకండి. దీన్ని విసిరి పారేయడానికి అంతకన్నా ప్రయత్నించకండి. నేను సంస్కారాన్ని చదువుకున్న క్షతగాత్రురాలిని. అంచేతే యిలా రాయగల్గుతున్నా. జీవితంలో అమ్మనయ్యే ఆశ నాకు అంతరించిపోయింది. ఒక కొడుక్కి నేను తల్లిని కాలేకపోయినా, ఒక తల్లి మనసు తయారుచేసుకొనె నా తల్లిని కావాలనీ, మాతృత్వంలో దైవత్వం వుందని, దైవ సాన్నిధ్యం చేరాలనీ ఎంతో ఆశగా ఈ డబ్బుని పొట్లం కడుతున్నాను. యిది పాపిష్టి డబ్బు కావొచ్చు. కానీ నా ఆలోచన మాత్రం పాపిష్టిది కాదని ప్రమాణంగా రాస్తున్నా. దయచేసి బాబుకి పాలు పట్టించండి. నా గురించి పట్టించుకోకండి. నన్ను కల్సుకోడానికి వృధా ప్రయత్నాలు చెయ్యకండి.

మీ

ఫిలోమినా,

చదువుకున్న కాగితం మడిచి, వంద రూపాయల నోటుకంటే భద్రంగా దాచుకున్నా.

నా కళ్ళ వెంట నీళ్ళు తిరిగాయి. అవి కన్నీళ్ళు కావు. నా హృదయం మెచ్చిన స్పందనా భావాలు.

చూశాను. ఉదయించే సూర్యుడు పసిపాపలా ఎర్రగా, బుర్రగా వున్నాడు.

ఎదురుగా హుస్సేన్‌సాగర్ నా కన్నీటి చెరువులా మెరుస్తోంది.

ఇంగ్లీషులో 'ఫిలోమినా' అంటే తెలుగులో 'పంకజం' అని అర్థం చెప్పుకుని ఇంటికి కదిలాను.

—కానీ ఇంటికి వెళ్ళి ఆకల్తో చచ్చిపోయిన నా కొడుకుని కావిలించుకుని భోరుమని ఏడుస్తానని నేనేనాడూ అనుకోలేదు. తను కళ్ళూ, వొళ్ళూ తిరిగి కింద పడిపోతుందని నా జానకి కూడా అనుకోలేదు.

★




వెలువడింది

రంగనాయకమ్మ రచన:

"రామాయణ విషవృక్షం" (ఆఖరి భాగం)

పేజీలు : 730 వెల : రు. 16-00

కథలు

* "ఎంతో వృత్తమున్నది! ఎన్ని కష్టాలో నాకు!"
* మూడో దొంగ (విభీషణుడు)
* రాముడు పోయాడా ? * పంచాయతీ
* చెప్పుల చోట్లో రాముడు. * రామరాజ్యం సొగసు

కథలు గాక

* కవిగా వాల్మీకి
* కొందరు రామాయణ విమర్శకులు
  - కొత్త సత్యనారాయణ చౌదరిగారి "రామాయణ రహస్యాలు"
  - సురవరము ప్రతాపరెడ్డిగారి "రామాయణ విశేషములు"
  - ముద్దు కృష్ణగారి "అశోక వనం"
  - త్రిపురనేని రామస్వామి చౌదరిగారి "శంబుక వధ"
  - చలంగారి "సీత అగ్ని ప్రవేశం"
  - పెరియార్ ఇ. వి. రామస్వామిగారి "రామాయణ—ఎ ట్రూ రీడింగ్"
* రామాయణ సంస్కృతిని ఎందుకు తిరస్కరించాలి ?

ప్రతులకు :

అరుణా పబ్లిషింగ్ హౌస్,

ఏలూరు రోడ్, విజయవాడ–520002.